1.2.1997 10 పేజీలు [illegible] విడిప్రతి రూ.0.25 పై Phone: 27354 Regd. No. HNL 18 [illegible]

ఉచితం, పొందండి,
మీకోసం ఈ అవకాశం
కల్కి ఏజెన్సీస్
13/37, వేమగుంటవారి వీధి,
మండపాల వీధి, నెల్లూరు
3 జార్ మిక్సీతో పాటు 1975 రూ.లకే 11 వస్తువులు ఉచితంగా పొందండి. కేవలం 1580 రూ.లకే మీరు కోరిన ISI గ్యాస్ స్టవ్‌తో పాటు 6 వస్తువులు పొందండి.
పూర్తి గ్యారంటీ, నాణ్యత
.... మా హామీ ....

# జమీన్ రైతు

N.V. REDDY
Fashion Care
నేటి నారీమణులకు
వినూత్న అవకాశం
మీరు ఆర్డరు ఇచ్చిన 2 రోజులలో తయారుచేసి ఇవ్వగల ఏకైక ఫ్యాషన్ కేర్. హ్యాండ్ ఎంబ్రాయిడరీ మరియు లేడీస్ టైలరింగ్ మా ప్రత్యేకత. వివరాలకు
N.V. రెడ్డి ఫ్యాషన్ కేర్
A.C. Complex, Opp. Cloth Market, Achari St., Nellore

నెల్లూరు జిల్లా ప్రత్యేక సంచిక

# దౌర్జన్యమే శ్రీ రామరక్ష!

రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఉప ఎన్నికల్లోనూ విజయం సాధించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పకడ్బందీ వ్యూహం రచించారు. వ్యూహం అంటే ఏమీ లేదు - పక్కాగా రిగ్గింగ్ జరిపించడమే! ఆళ్ళగడ్డలో ఇందుకు పెద్దగా కష్ట పడవలసిన పనిలేదు; కాంగ్రెస్ నేత గంగుల ప్రతాపరెడ్డి ముఖం చాటేయడంతో దేశం ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఆ నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో తనకు ఎదురులేకుండా చేసుకున్నాడు. ఆయన భార్యే అభ్యర్థి; ఓట్లన్నీ ఆయన చెప్పిన వారే చెప్పినట్లు వేయాలి తప్ప, స్వతంత్రంగా బ్యాలెట్ పత్రం చేతితో తాకితే తూటా తలలో దూసుక పోతుంది. బిగ్‌బాస్ విజయ భాస్కరరెడ్డి కూడా భూమా దెబ్బకు గింగిరాలు తిరిగి బావురు మంటున్నాడు. కాంగ్రెస్ క్యాండిడేట్ రామపుల్లారెడ్డి ఘటికుడే కాని - ఆయన ప్రభావం చాలా కొద్ది గ్రామాలకే పరిమితం.

**మూడుస్థానాల్లోనూ రిగ్గింగ్ మంత్రం పఠిస్తున్న సిఎం**

తతిమా రెండు నియోజక వర్గాలు - దర్శి, పార్వతీ పురంలలో చంద్రబాబే స్వయంగా రిగ్గింగ్ పథకం రచిస్తున్నారు. గెలుపుకు దౌర్జన్యమే శ్రీరామ రక్ష అన్న సూత్రం పార్లమెంట్ ఎన్నికల్లోనే బాగా వంట బట్టించు కొన్నారాయన. ఈ ఎన్నికలాయనకు మంచినీళ్ల ప్రాయం. పోలీసులు చాలు - ఓట్లు గ్రుద్దేయడానికి! ప్రతి పోలింగు బూతు దగ్గరా తెలుగు దేశం కార్యకర్తలు ఓట్లు గ్రుదుకోవ డానికి సంబంధిత ఎస్ఐ, సిఐలు సహకరించాలి; కాంగ్రెస్ వారు ఆ పని చేయకుండా పోలీసులే జాగ్రత్త పడాలి. సింపుల్ ఆపరేషన్. అయితే దర్శిలో కాంగ్రెస్ అభ్యర్థి అంత తేలికగా లేడు; గట్టి ప్రతిఘటనే ఇస్తున్నాడు. పార్వతీ పురంలో మాత్రం చంద్రబాబు రిగ్గింగ్ మంత్ర పఠనానికి పెద్ద ఆటంకాలు ఎదురుకావని పరిశీలకుల అంచనా.

ఆయనంత పట్టుదలగా చిన్న పామును సైతం పెద్ద కర్రతో కొట్టాలని చూస్తుంటే - కాంగ్రెస్ మాత్రం మన్నుతిన్న పాము వలె పడివుంది. పిసిసి నిద్రావస్థలో ఏ మాత్రం మార్పు లేదు.

***

ఆహ్వానం హోటల్ లోపల, గదిలో చేరి రంకెలు పెట్టడం తప్ప హరికృష్ణ మరేమీ చేయలేక పోతున్నాడు. తనకు మంత్రిత్వం కూడా లేకుండా చేసిన చంద్రబావన నలిపి, నమిలి, మ్రింగేయాలనేంత కక్ష క్రోధం మాత్రం వున్నా యాయనలో కాని - తెగించి బయటపడే సాహసం చిక్కడం లేదు. తొందరపడి తిట్ల దండకం లికించు కొంటే -

కొరవ 8 పేజీలో

## మందురావడం ఖాయం— ఎప్పుడన్నదే సందేహం!

"చంద్రబాబు విస్కీ ఇవ్వబోతున్నారు. గ్లాసులు రెడీ చేసుకోండి" అని గత వారం మీరు చెప్పిన జోస్యం చదివి, నిజమేననుకొని, కడిగి పెట్టిన గ్లాసులు దుమ్ము పట్టి పోతున్నాయి; కాని విస్కీ మాత్రం రానేలేదని" చిరాకు పడుతున్నారు మందు ప్రియులు. విస్కీ రానిమాట నిజమేకాని, మేము చెప్పిన జోస్యం మాత్రం అబద్ధం కాదు. పాపం చంద్ర బాబేమో మందు బాబులను విస్కీ మత్తులో మునకలేయించాలని మహా ముచ్చట పడిపోతున్నాడు; ఆ చాదస్తపు పెద్దాయనుండాడే - గవర్నర్ గారు - సంజీవని విద్య ఒలకబోయకుండా కమండలానికి అడ్డం పడిన శుక్రాచార్యుల వారివలె ససేమిరా అంటున్నారు. ముఖ్యమంత్రి ఎంత మొత్తుకున్నా ఆర్డినెన్స్‌పై సంతకం

కొరవ 8 పేజీలో

## కేబుల్ టివి చందా వివరాలు

కేబుల్ టీవీ చందా రేట్లు టౌన్‌లోని అన్ని ప్రాంతాలలో ఒకే రీతిలో వుండాలని నిర్ణయించాము. అందరు ఆపరేటర్లూ ఇక నుంచి ఒకే రేటు పద్ధతిన చందాదారుల నుంచి వసూలు చేస్తారు.

బ్లాక్ అండ్ వైట్ టీవీ నెలకు రూ.75/-లు
కలర్ టీవీ నెలకు రూ.110/-లు

పై విధంగా చందా చెల్లించిన వారికి మాత్రమే స్టార్ మూవీస్, ఇఎస్‌పిఎన్, జిసినిమా, ఎసిఎన్, సిటీకేబుల్ వంటి పే ఛానల్స్ ప్రసారం చేయడం జరుగుతుంది. తతిమా వారికి ఇవన్నీ డిస్‌కనెక్ట్ చేసి ఈటివి, జెమిని, జీటివి ఛానల్స్ వంటివి మాత్రం ప్రసారం చేస్తాము. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఈ రేట్లు అమలులో వున్నాయి. మేము మాత్రం, ఇంత కాలం తక్కువ రేట్లు వసూలు చేశాము. సిబ్బంది జీతభత్యాలు, పరికరాల ఖర్చు వంటివి పరిగణిస్తే ఈ ధర చాలా సరసం. అందరూ మమ్మల్ని అర్థం చేసుకొని సహకరించాలని మనవి.

*KIND ATTENTION*
**T.V. OWNERS**

Convert your Indian/Imported TV into 90 channel Remote tuning with O.S.D. and mute at your door steps. Just for Rs.1450/- only, by Qualified Personal.

for details please contact:

**SAI ELECTRONICS**
Shop No.7, Saibhavan Complex,
16/24, M.V. Agraharam, Trunk Road, Nellore

NOTE: We undertake repairs of Cordless Telephones & Instruments.

**టీ.వీ. యజమానులకు శుభవార్త**

మీ స్వదేశీ, విదేశీ టీ.వీ.లను 90 ఛానల్స్ ట్యూనింగ్ స్క్రీన్ మీద కనబడునట్లు రిమోట్ విధానంగా కేవలం రూ.1450/-లకే మీ ఇంటి వద్దనే మార్పు చేసి ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి.

**సాయి ఎలక్ట్రానిక్స్**
షాపు నెం. 7, సాయిభవన్ కాంప్లెక్సు,
16/24, యం.వి. అగ్రహారం, ట్రంకు రోడ్డు, నెల్లూరు

# పిలవకుండానే కౌన్సిలర్లు కట్టకట్టుకొని వచ్చేశారు!

కలిసొచ్చే కాలం వస్తే నడిచొచ్చే కొడుకు పుడతాడట; నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి దశ ఇప్పుడటు వంటి మహర్దాతక దిశలో పరిభ్రమి స్తూంది. కలిసి రావడ మంటే అట్లా ఇట్లా కాదు – ముప్పాతిక భాగం కౌన్సిలర్లు పోలో మంటూ తోసుకొని ఆయనింటికి వచ్చేశారు. మొన్నటి వరకు నా అని చెప్పుకునే వాళ్లు కౌన్సిల్ లోపల నలుగురు కూడా లేరాయనకు; బాడీ గార్డుల్లాగా ముందు వెనుక ముగ్గురంటే ముగ్గురిని పెట్టుకొని లింగు లింగు మంటూ తిరిగే వాడు. బుద్ధి జెన్ కారులోనూ ఖాళీ మిగిలేది. ఇప్పుడు వివేకానంద రెడ్డి కదలాలంటే డబుల్ డెక్కర్ బస్సు కావలసి నట్లుంది. రాజు వెడలె రవి తేజము లరయగ అన్నట్లు నలభై మంది కౌన్సిలర్లను గుంపుగా పోగేసుకొని తిరిగేస్తున్నారు.

కానీ ఖర్చు పెట్ట లేదు; ఎవరి గడ్డమూ పట్టుకునీ బ్రతిమ లాడలేదు; ఎవరి మధ్యా చీలికలు తేలేదు; ఎవరినీ తన వద్దకు రమ్మని పిలవనూ లేదు. అయినా అందరూ వచ్చేశారు. అదృష్టం అంటే అది! ఇది వరకు, కాంగ్రెస్‌లో మాగుంట వర్గం వివేకాను ఉడకాడిం చేందుకు శత్రు శిబిరం నిర్వహించేది. ఆ కుటుంబం రాజకీయాలకు దూరం కావడంతో వారికి ఆశ్రయం దొరకక ఈ ఆశ్రమంలోనే చేరి పోయారు; రమేష్ రెడ్డికి మంత్రిత్వం పోవడం, ఆ తర్వాత ఆయనా ఛైర్మన్‌తో చెట్టపట్టాల్ వేసి తిరగను సంసిద్ధుడు కావడంతో తెలుగు కౌన్సిలర్లందరూ ఛైర్మన్ శరణం గచ్ఛామి అని కోరస్‌లో పాడేశారు.

### నెల్లూరు ఛైర్మన్ దశ తిరిగింది

సిపిఎంలో 'వర్క్స' ఇంటరెస్ట్ తప్ప, 'వర్క్' ఇంటరెస్ట్ తక్కువ; అందరూ పాడే పాటే తామూ పాడేస్తే నాలుగు పనులు చక్కగా చక్క బెట్టుకో వచ్చునని వారూ మూకుమ్మడిగా కదలి వచ్చేశారు. ఇదంతా ఒకటి రెండు నెలల తేడాతో జరిగి పోయింది.

ఇప్పుడు ఛైర్మన్‌కు ఎదురులేని పరిస్థితి. ఒకటిన్నర సంవత్సరం మైనారిటీలో వుండి కాళ్లు, చేతులు ఆడించ లేక సతమతమైన వాడికిప్పుడు – జాగ్రత్తగా వుంటే రానున్న మూడున్న రేళ్లూ మంచి పనులు చేసేందుకు సావకాశం దొరికింది. ఇప్పటికే టౌన్‌లో రెండు, మూడు కోట్లు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నారు. కేంద్రం, రాష్ట్రం, ప్రపంచ బ్యాంకులు దయ తలిస్తే ఈ ఏడాదిలో మరో ఐదు కోట్లు వచ్చే అవకాశం వుందట. ఈ స్వేచ్ఛా వాతావరణంలో నైనా ఛైర్మన్ – వచ్చిన నిధులు కౌన్సిలర్లకు పంచడం కాకుండా – అవసరాల ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకొని పనులు చేపడితే – టౌన్ సక్రమంగా అభివృద్ధిలోకి వస్తుంది. పార్కులు, బడులు, ఆట స్థలాలు, గ్రంథాలయాలు, ఓపన్ ఎయిర్ ఆడిటోరియంల వంటి వాటి పట్ల మునిసిపాలిటీకి శ్రద్ధే లేదు. తమ నిధుల్లో కొంతైనా వాటికి ఖర్చు పెట్టకుంటే ఎట్లా? శాశ్వతంగా వుపయోగపడే మంచి పనులపై దృష్టి కేంద్రీకరించాల్సిన సమయం ఇది; ఛైర్మన్‌గారు ఆలోచించాలి.

# నమ్మి కొనదగిన నికరమైన షేరు రెయిన్ కాల్సినింగ్!

విశాఖ పట్టణంలో నిర్మిత మౌతున్న – రైన్‌కాల్ సినింగ్ కంపెనీ పబ్లిక్ ఇష్యూకు రాబోతూంది. అల్యూమినియం తయారు చేయడానికి అవసరమైన క్యాల్ సినింగ్ పెట్రోలియం కోక్ అనే ముడి పదార్థం తయారు చేయడం ఈ కంపెనీ వ్యాపారం. ఏడాదికి రెండు లక్షలా యాభైవేల టన్నుల కోక్ తయారు చేస్తారు. ఇది ఆసియాలో కెల్లా అతి పెద్ద ఫ్యాక్టరీ. వీరు తయారు చేసే కోక్ నంతటినీ విదేశాలకు ఎగుమతి చేస్తారు. అందుకు సరిపడా అమ్మక వప్పందాలు జరిగి పోయాయి. నెల్లూరుకు చెందిన కాంట్రాక్టరు, ఎన్నార్ సినీ విలాస్ అధిపతి, ప్రియ సిమెంట్స్ పారిశ్రామికుడు, కపటం, కల్మషం లేని స్నేహశీలి శ్రీ ఎన్. రాధాకృష్ణా రెడ్డి కుటుంబీకులు దీన్ని స్థాపిస్తున్నారు. ఆయన కుమారుడు జగన్మోహనరెడ్డి ప్రధాన ప్రమోటరు. 42 వేల కోట్ల రూపాయల అమెరికన్ కంపెనీ – హూస్టన్ ఇండస్ట్రీస్ – ఇందులో సహ భాగస్వామి.

280 కోట్ల మొత్తం పెట్టుబడిలో ఈక్విటీ 110 కోట్లు; తతిమా భాగం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ, ఐడిబిఐ, ఐఆర్‌బిఐ వంటి స్వదేశీ సంస్థలు అప్పుగా ఇచ్చాయి. పబ్లిక్‌కు వచ్చే షేర్ల విలువ కేవలం ఇరవై ఎనిమిదిన్నర కోట్లు.

### షేర్ కాలం

పబ్లిక్ ఇష్యూకు వచ్చే కంపెనీలలో దేన్ని నమ్మాలో, ఏది బూటకమో అర్థంకాక; వేలు పెడితే వళ్లు కాలిపోతుందని అంగరూ భయపడే ప్రస్తుత పరిస్థితిలో – నికరము, నమ్మకము, నిజాయితీ కల్గిన కంపెనీలో పెట్టుబడి పెట్టే అవకాశం కల్పిస్తూంది ఇష్యూ!

ఎంతో ఉజ్వల భవిష్యత్ కల్గిన కంపెనీ ఇది. వీరి ఉత్పాదనకు స్వదేశంలోనే కాదు – సమీప దేశాలు వేటిలోనూ పోటీ లేదు. మార్కెటింగ్ భయం లేదు. పెటుబడి చాలకుండా

కొరవ 6 పేజీలో


రంజాన్, కళ్యాణ శుభ ముహూర్తాలను 'చందన' వస్త్రాలతో సంబరాలు చేసుకోండి



కంచి సొసైటీ వారి గొప్ప బంపర్ ఆఫర్

డిస్కౌంట్ రేట్లకంటే కూడా తక్కువ ధరలు
ఈ పండుగ సంబరాలలో అదే మీకు చందన కానుక



కంచి సొసైటీ పట్టు చీరలు, గిరిజ, అపూర్వ, ఐశ్వర్య, శ్రీమతి, ములాయ్ శిల్క్, కోరా, బై కోరా, కళాంజలి, గద్వాల్, వెంకటగిరి, పాటూరు, కంచి ప్రింట్ అత్యంత తక్కువ ధరలలో

చుడీదార్స్ నిలయం చందన | కంచిపట్టు చీరల ఖజానా

మా జెంట్స్ మెగా షోరూంలో కనీవినీ ఎరుగని ధరలు, కనులు మిరుమిట్లు గొలిపే రకాలు మిల్లు ధరలకే అమ్మకం.

అత్యంత తక్కువ ధరలకే ప్రఖ్యాత మిల్లుల సూటింగ్ & షర్టింగ్ బిట్స్

హోల్‌సేల్ రేట్లకే రీటైల్ అమ్మకం చేసే ఏకైక సంస్థ

చందన®
శారీ మందిర్
ట్రంకు రోడ్డు, ఫోన్: 23420
నెల్లూరు

# పిల్లలు పుట్టక పోవడం శాపం కాదు-శారీరక లోపం!

ఏ దంపతుల సాంసారిక జీవితానికైనా సార్థకత చేకూరేది – సంతానం కల్గడంతోనే; అందువల్లే సంతాన ప్రాప్తిరస్తు అనే దీవెన అత్యంత శుభ ప్రదమైనదిగా భావిస్తాం మనం. కానీ నూటికి పదిమందికి ఈ అదృష్టం అంత సులభంగా కలగదు. చెట్లు, పుట్టల చుట్టూ తిరిగి, సంతాన ప్రాప్తి కోసం తంటాలు పడుతుంటారు కొందరు దంపతులు.

ఇదివరకైతే – సంతానం లేకపోవడం కేవలం కర్మఫలంగా, శాపంగా భావించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. సంతాన లేమిపై వైద్య శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు జరిగాయి; అద్భుత ఫలితాలూ వచ్చాయి. సంతానం కలగక పోవడానికి గల కారణాలు నిర్ధారించడం, సంతానం కల్గించ డానికి చికిత్సలు చేయడం సర్వ సాధారణమై పోయింది. ఆ వైద్యం అందరికీ అందుబాటులో వుంది కూడా!

పూర్వపు రోజుల్లో పిల్లలు పుట్టక పోవడానికి స్త్రీయే కారణమని నిందించేవారు. కాని ఈ రంగంలో జరిగిన పరిశోధనల ఫలితంగా లోపం స్త్రీలలోనే కాదు, పురుషులలో కూడా వుంటుందని కనుగొనడం జరిగింది. 25 నుండి 35 శాతం కేసులలో స్త్రీ లోపం వుంటే, 10 నుండి 22 శాతం కేసులలో పురుషుని లోపం వుంటుంది. 20 నుండి 30 శాతం కేసులలో ఇద్దరిలోనూ లోపం వుండవచ్చు. 10 శాతం కేసులలో ఇద్దరిలోనూ లోపం లేకపోవచ్చు.

గర్భ నిరోధక మాత్రలు కాని, సాధనాలు కాని వాడకుండా, పెళ్లయి ఒక ఏడాది గడిచి పోయినా స్త్రీ గర్భం దాల్చకపోతే ఆ జంట వైద్య పరీక్ష జరిపించు కోవడం అవసరం. స్త్రీ, పురుష లిరువురూ డాక్టరు దగ్గర హాజరు కావలసి వుంటుంది.

**డాక్టర్ సలహాలు**



**డాక్టర్ పద్మజారాణి**
ఎంబిబిఎస్., డిజిఓ
త్రివేణి హాస్పిటల్
బృందావనం, నెల్లూరు

## స్త్రీలలో సంతాన లేమికి కారణాలు

అండాశయం నుండి అండం విడుదల కాకపోవడం; విడుదల అయిన అండం మరియు వీర్యకణాలు (శుక్ర కణాలు) ప్రయాణించే ఫెలోపియన్ ట్యూబులలో అడ్డంకులు ఏర్పడడం; జన నేంద్రియాలలో ఇన్‌ఫెక్షన్లు కలగడం; గర్భ సంచి ఆకారంలో, అమరికలో లోపాలు; గర్భసంచి మధ్యలో అడ్డు గోడలు వుండడం; ఎండో మెట్రియోసిస్ అనే ఒక రకం వ్యాధి; హార్మోనులలో తేడాలు; జన నేంద్రియాలకు టి.బి. సోకడం తదితరాలు ప్రధాన కారణాలు.

వీటిలో ఏ స్త్రీకి ఏ కారణం వల్ల పిల్లలు పుట్టడం లేదో నిర్ధారిం చేందుకు హిస్టిరో సాల్పింజోగ్రఫీ, లాపరో స్కోపి, హిస్టిరో స్కోపి, అల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి అధునాతనమైన పరీక్షా ప్రక్రియ లున్నాయి. వీటిని ఉపయోగించి నూటికి 90 నుండి 95 శాతం వరకు కారణాన్ని నిర్ధారించ వచ్చు. కారణాన్ని బట్టి చికిత్స వుంటుంది.

## పురుషులలో సంతాన లేమికి కారణాలు

వీర్యంలో వీర్య కణాల సంఖ్య తక్కువగా ఏర్పడడం; కణాల ఆకారంలో, కదలికలలో తేడా లుండటం; వృషణాలలో వీర్య కణాలు తయారు కాకపోవడం లేదా తయారయినవి బయటకు వచ్చే దారిలో అడ్డంకులు వుండటం; జన నేంద్రియాలలో ఇన్‌ఫెక్షన్లు వుండటం; హార్మోనులలో తేడాలుండటం; షుగర్, టి.బి. వంటి వ్యాధులు కలిగి వుండటం; క్రోమోజోముల అమరికలో తేడాలుండటం.

పురుషులలో కూడా ఇంద్రియ పరీక్ష, రక్త పరీక్షలు చేసి కారణాన్ని నిర్ధారించ వలసి వస్తుంది. వీరిలో కూడా కారణాన్ని బట్టి చికిత్స వుంటుంది.

## చికిత్సా విధానాలు

50 నుండి 60 శాతం కేసులలో కేవలం చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా, మందుల ద్వారానే ఫలితం సాధించ వచ్చు. అండాశయం నుంచి అండం విడుదల అయ్యేటట్లు చేయడానికి, వీర్య కణాల సంఖ్యను పెంచేందుకు, హార్మోనుల లోపాలు సరిచేసేందుకు, ఇన్‌ఫెక్షన్లు తగ్గించేందుకు ఎన్నో రకాలైన మందులు మార్కెట్లో లభిస్తున్నాయి.

కొన్ని కేసులలో ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్, లాపరో స్కోపిక్ సర్జరీ, హిస్టిరో స్కోపిక్ సర్జరీ వంటి ప్రక్రియల ద్వారా ఫలితం సాధించ వచ్చు.

ఈ పద్ధతులేవీ పనిచేయక పోయినా, సంతాన లేమికి భార్యా, భర్త లిరువురి లోనూ లోపం లేదని తెలిసినా, ఫెలోపియన్ ట్యూబులలో సరిదిద్దలేని లోపాలు వున్నా I.V.F., GIFT, ZIFT వంటి అధునాతనమైన 'అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నిక్స్' ప్రయోగించి సంతాన ప్రాప్తి కల్గించవచ్చు. ఇంకా వివరాలు కావాలంటే స్వయంగా సంప్రదించండి.

## ఆనందలహరి

—పెరుగు రామకృష్ణ

బొంబాయి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ జరిగే సమయంలో, ఒక క్రికెటర్ భార్య ఫోన్‌చేసి, తన భర్తను పిలవమంది.

"అమ్మా, అయ్యగారు ఇప్పుడే బ్యాటింగ్ కెళ్ళారు; వారు వచ్చాక మీకు వెంటనే ఫోన్ చేయమని చెప్తానన్నాడు"... ఒక నిర్వాహకుడు.

"ఏం ఫర్వాలేదు... నేను లైన్‌లోనే వుంటాను. ఆయన వికెట్ దగ్గర 'అట్టే' వుండరు లెండి"... అంది సింపుల్‌గా డకౌట్ల స్పెషలిస్టు అయిన ఆ క్రికెట్ వీరుడి భార్యామణి.

***

ఢిల్లీ పార్లమెంటు వద్ద ఒక భిక్షగాణ్ని చూసి జాలిపడి పందరూపాయలు నోటు యిచ్చారు దక్షిణాది నుంచి వచ్చిన ఒక ముఖ్యమంత్రి

అది తీసుకొన్న ఆ భిక్షగాడు 'అయ్యా తమరెవరు...? యింత వుదారంగా వంద యిచ్చారు..." ప్రశ్నించాడు

నేను "ఫలానా రాష్ట్ర ముఖ్యమంత్రి" అని చెప్పాడాయన గర్వంగా గడ్డం గీరుతూ

అంతే! వెంటనే ఆ పందనోటు తిరిగి యిచ్చేస్తూ.... "క్షమించండి నేను సహచరుల దగ్గర ఏమీ తీసుకోను..." అంటూ వెళ్ళి పోయాడు భిక్షగాడు.

***


గెల్చుకోండి బంగారం...
ఎసిఎన్ గోల్డ్‌కూపన్ ద్వారా...

ఈ క్రింద కూపన్‌పై మీ అడ్రసు క్లియర్‌గా వ్రాసి ఈ కూపను పోస్టు బాక్స్ నెం.53, నెల్లూరు-1కి పోస్టు చేయండి లేదా క్రింద పేర్కొన్న ప్రదేశాలలోని గోల్డ్‌బాక్స్‌లలో వేయండి.

బహుమతి:-
10 గ్రాముల బంగారు గొలుసు
నెల నెలా, ప్రతినెలా ఈ పసిడి బహుమతి వుంటుంది.

DROP THIS COUPON IN ACN GOLD BOX

Operator Name
MONTH
YEAR
NAME:
ADDRESS:
Phone:
AMOUNT Rs.
OPERATOR RECEIPT NO.
Signature

ఈ కూపను నెల్లూరు, కోవూరు పట్టణాలలోని కేబుల్ కనెక్షన్లు వున్న వారికి మాత్రమే 28.2.97 లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయవలెను.



A Golden Finale to the Gorgeous Parade

స్త్రీల అందాన్ని పెంచే ఆభరణాలు, ముక్కుకు ముక్కెర, చెవులకు జూకాలు, కాళ్ళకు పట్టీలు, మెడలో చంద్రహారాలు, నడుముకు వడ్డాణం, చేతులకు స్వర్ణపు గాజులు వంటి విభిన్న ఆభరణాల తయారీలో స్త్రీల మనసులు చూరగొన్న ప్రఖ్యాత షోరూం




Shankarlal Jain Manilal Jain Narendra Jain

జైన్ సిల్వర్ ప్యాలెస్
(గోల్డ్, డైమండ్ & జ్యూయలర్స్)
మండపాల వీధి, జైన్ దేవాలయం ప్రక్కన, నెల్లూరు, Ph: 31372, Fax: 31572


గోల్డ్ కూపన్ గెల్చుకొన్న చందాదారుడి నుంచి కనెక్షన్ ఫీజు వసూలు చేసిన కలెక్షన్ సిబ్బందికి రూ.1,116ల ప్రత్యేక బహుమతి వుంటుంది.

